క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

మొయినాబాద్: మొయినాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సురంగల్ ఫీడర్, శ్రీరాంనగర్ ఫీడర్‌లకు సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని మండల విద్యుత్ ఏఈ హనుమానాయక్ తెలిపారు. విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సురంగల్, శ్రీరాంనగర్, ముస్తఫాహిల్స్, ఆయా ప్రాంతాల్లోని ఫాంహౌస్‌లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అన్నింటికన్నా విలువైనది స్నేహం


వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న వాసుదేవరెడ్డి తదితరులు

షాబాద్: జీవితంలో అన్నింటికన్నా స్నేహం విలువైనదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపూర్ గ్రామంలో యువతకు టీ షర్ట్స్, వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహానికి వయసుతో సంబంధంలేదన్నారు. కష్టాలు వచ్చినప్పుడు స్నేహితుడు తోడుగా నిలుస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, సీహెచ్ నాగరాజు, రాములు, జంగయ్య, నర్సింహాచారీ, చెన్నయ్య, ఆంజనేయులు తదితరులున్నారు.

ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

శంకర్‌పల్లి: పేద ప్రజల కోసం తనవంతు సహాయ సహకారులు అందిస్తున్నారని శంకర్‌పల్లి మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం కృష్ణ వేణి కూతురు కీర్తన పెళ్లి ఖర్చుల కోసం రూ. 1లక్ష, 11వేల నగదును అందజేశారు. పేద వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంక్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి, కాలనీ వాసులు ఉన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాదాసి కురువలు

షాద్‌నగర్ రూరల్: మాదాసి, మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అసెంబ్లీలో ప్రస్తావించినందుకు హర్షం వ్యక్తంచేస్తూ.. ఆదివారం మాదాసి కురువలు ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్ మాట్లాడుతూ కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే కోరడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో శ్రీనాథ్, సుధాకర్, నవీన్, మహేశ్, శేఖర్, కుమార్, అజయ్, శ్రీశైలం, నర్సింలు, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంతలో సౌకర్యాలు కల్పించాలి


అంగడిని పరిశీలిస్తున్న సంఘం ప్రతినిధులు

కందుకూరు: గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆదివారం కందుకూరు చౌర స్తాలో కొనసాగుతున్న అంగడిని తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ కందుకూరు పంచాయతీ అంగడి వేలం పాట నిర్వహించి లాభపడుతున్నా, కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సరైన స్థలం లేదని, తాగు నీరు, మరుగుదొడ్లు లేవని, విశ్రాంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. అన్ని వసతులు కల్పించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షుడు పెంటయ్య, సహాయ కార్యదర్శి మల్లేష్, సభ్యులు పాలేశ, డి.కృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమం లేని వసతి గృహాలు!

- వసతి గృహం... అవస్థలమయం
- కనీస సౌకర్యాల కొరత
- శిథిలావస్థలో భవనం
- వర్షం కురిస్తే చిత్తడే
- దారుణంగా మరుగుదొడ్లు


శిథిలావస్థలో బీసీ బాలుర వసతి గృహ భవనం

షాద్‌నగర్ రూరల్: సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. శిథిలావస్థకు చేరిన భవనం, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. వీటి నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదన్న ఆరోపణలున్నాయి.

శిథిలావస్థలో భవనం

పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహంలో 40 విద్యార్థులు ఉన్నారు. కండ్ల కలక సోకడంతో ప్రస్తుతం ఐదుగురు విద్యార్థులే ఉన్నారు. భవనం శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టకపోవడంతో చిన్న వర్షానికే గదులు కురుస్తున్నాయి. గదుల్లోకి వర్షపు నీరు రావడంతో విద్యార్థులు పడుకునేందుకు కూడా చోటు దొరకడం లేదు.

సమస్యలతో అవస్థలు

హాస్టల్‌లో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు అవస్థల పాలవుతున్నారు. కొన్ని గదుల్లో కిటికీలకు తలుపుల్లేవు. మరుగుదొడ్లకు కూడా తలుపులు లేవు. దీనికితోడు మరుగుదొడ్లను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. అంతేకాకుండా విద్యార్థులకు కరెంటు కష్టాలు పిడిస్తున్నాయి. స్విచ్ వేసినా ఒక్కోసారి బల్బులు వెలగడం లేదు. దీంతో చీకట్లో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. స్విచ్ బోర్డులు పగిలిపోయాయి. దీంతో ఎక్కడ విద్యుత్ షాక్ తగులుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

సౌకర్యాలు కరువు

కొత్తూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో 102, కేజీబీవీలో 360 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. ఎస్సీ బాలికల హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫామ్స్ అందలేదు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు లేకపోవడంతో ఇరుకుగానే నిద్రించడం ..చదువుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత లోపించింది. హాస్టల్ సిబ్బంది ఉడికి ఉడకని అన్నమే వడ్డిస్తున్నారు. అంతేకాకుండా కేజీబీవీ, ఎస్సీ హాస్టళ్లలో సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు లేవు. వీటిని శుభ్రం చేసే సిబ్బంది లేకపోవడంతో అపరిశుభ్రంగా మారుతున్నాయి.

చేవెళ్ల మండలంలో..

చేవెళ్ల: చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్సీ బాలికల, బాలుర, బీసీ బాలుర, కస్తూర్బాగాంధీ వసతిగృహాలు ఉన్నాయి. ఎస్సీ బాలుర వసతిగృహంలో 50 మందిలోపే విద్యార్థున్నారు. ఇక ఎస్సీ బాలికల హాస్టల్‌లో 78 మంది విద్యార్థినీలు ఉన్నారు. వీటికి సొంత భవనాలు ఉన్నాయి. కానీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. ఎస్సీ బాలికల వసతిగృహంలో నీటి సంపు లేక పోవడంతో ప్లాస్టిక్ ట్యాంకుల్లో నింపిన నీటిని వినియోగించుకుంటున్నారు. గదుల్లో కిటికీలకు తలుపులు లేవు. చేవెళ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో కూడా నీటి సమస్య ఉంది. నీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపించాలని విద్యార్థులు కోరుతున్నారు.

అన్నీ సమస్యలే

షాబాద్: షాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 113 మంది విద్యార్థులున్నారు. బెడ్‌షీట్లు, పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేయలేదని విద్యార్థులు వాపోయారు. అలాగే బీసీ బాలుర వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని అంటున్నారు. విద్యార్థులకు కనీసం నీటి కష్టాలు తీరలేదు.

“వర్షం పడితే అవస్థలే


ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గదులు కురుస్తున్నాయి. సామానులు పెట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి సమయాల్లో వర్షం పడితే పడుకునేందుకు కూడా చోటు ఉండడం లేదు.

– ఆంజనేయులు, 7వ తరగతి, బీసీ బాలుర వసతిగృహం, షాద్‌నగర్

స్విచ్ వేసినా బల్బు వెలగదు


హాస్టల్‌లో కొన్ని గదులలో స్విచ్ వేసినా బల్బు వెలగదు. బల్బు పడాలంటే స్విచ్‌ను గట్టిగా నొక్కాల్సి వస్తోంది. స్విచ్ బోర్డులు పగిలిపోయాయి. దీంతో విద్యుత్ షాక్‌కు గురయ్యే అవకాశం ఉంది.

– శివ, 9వ తరగతి, బీసీ బాలుర వసతిగృహం, షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

టీపీసీసీ నేత శంకర్

కొత్తూరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని పెంజర్ల, తిమ్మాపూర్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై గెలిచే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందనే నమ్మకంతోనే నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కలిసి కట్టుగా పార్టీను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎర్రోళ్ల జగన్, జలంధర్‌గౌడ్, గౌస్‌పాష, భాస్కర్, నర్సింహ్మా, శేఖర్, రమేశ్, శ్రీను, అరుణ్, శివకుమార్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం గంగన్నగూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శంకర్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు మరిచిపోలేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఆపలేరు

షాద్‌నగర్‌రూరల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొత్తూరు, కొందుర్గు, కేశంపేట మండలాలకు చెందిన వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వీర్లపల్లిశంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గద్దర్‌కు నివాళి

ప్రజా గాయకుడు గద్దర్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గద్దర్ జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని కొనియాడారు. ఆయన మరణం పీడిత ప్రజలకు ఎంతో లోటన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, బాబర్ అలీఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న శంకర్

బీఆర్ఎస్ విజయానికి కృషి

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము


బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాము

మొయినాబాద్ రూరల్: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేద్దామని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము అన్నారు. ఆదివారం ఎన్కెపల్లి, జీవన్‌గూడ గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఎన్కెపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్ అధ్యక్షతన త్రిషల్ ఫామ్‌హౌజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపే లక్ష్యంగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్కెపల్లి గ్రామ ఉపాధ్యక్షుడు సునీల్, మాజీ ఎంపీటీసీ ఆనంద్, గ్రామ మహిళా అధ్యక్షురాలు ప్రమీళ, నాయకులు సురేశ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, సురేశ్, కృష్ణ, యాదగిరి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల చప్పుడు గద్దర్


గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం తదితరులు

చేవెళ్ల: ప్రజాగాయకుడు గద్దర్ మృతిపై చేవెళ్ల మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఆదివారం చేవెళ్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ గద్దర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. పొడుస్తున్న పొద్దు మీద అనే పాట తెలంగాణ ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకుపోయిందన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులతో పాటు సంఘాల నాయకులు వేరువేరుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నేడు తలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

తలకొండపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని సూపరింటెండెంట్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగాయిపల్లి తండాలో బీటీరోడ్డు నిర్మాణ పనులు, చుక్కాపూర్‌లో పంచాయతీ భవనం, బీటీ రోడ్డు పనులు, చెన్నారంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఆమనగల్లు మండలం విఠాయిపల్లి నుంచి చెన్నారం మీదుగా కడ్తాల్ మండలం బాలాజీనగర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శంకుస్థాపన చేయనున్నారని, అనంతరం సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వైకుంఠధామాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంతవరకు పోరాటం ఆగదని జేఏసీ నాయకులు రేణురెడ్డి అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారానికి 35వ రోజుకు చేరుకున్నాయి. పద్మశాలిసంఘం దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత దామోదర్, డేవిడ్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, పర్వతాలు, లక్ష్మీపతి, మాచ్చెందర్, బాలస్వామి, రాములు, సర్పంచ్ జయమ్మ, ఉప సర్పంచ్ బాలస్వామి, రామచంద్రయ్య, రేణురెడ్డి, శేఖర్, అంజయ్య, భాస్కర్, కృష్ణయ్య, బాలకిష్టయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రాబోతోంది

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్


నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన మూడు నెలల్లో ముగుస్తుందని, ఇందిరమ్మ రాజ్యం రాబోతోందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీసెల్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అవినీతి పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు.

గ్రామ కమిటీలు ఇవే..

బీసీసెల్ కమిటీ అధ్యక్షుడుగా మహేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేశ్, ఉపాధ్యక్షుడుగా హరీశ్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, క్యాదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా బాల్‌రాజ్ ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎస్సీసెల్ కమిటీ అధ్యక్షుడిగా చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నవీన్, ఉపాధ్యక్షుడుగా నర్సింహ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బసప్ప, సాయిలు, జగన్నాథంగౌడ్, శివ, రఘుగౌడ్, అంజయ్య, దేవేందర్, మహేశ్, గోవర్ధన్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, మున్నా, శివానంద్‌గౌడ్, లక్ష్మయ్య, సీతారాం పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

షాద్‌నగర్ రూరల్: నియోజకవర్గంలో మెడికల్ మాఫియాను అరికట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా షాద్‌నగర్ ప్రాంతంలో ఆర్ఎంపీలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రులతో కుమ్మక్కై రోగుల నుంచి లక్షలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఆసుపత్రులపై సబంధిత అధికారులు నిఘా పెట్టాలని కోరారు. అవసరం లేకున్నా పరీక్షల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ స మావేశంలో ఐఎంఏ సభ్యులు నాగవర్ధన్‌రెడ్డి, దిలీప్‌చంద్ర, కుమార్, శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డి, చందులాల్‌రాథోడ్, విజయకుమార్, ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు


రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న రత్నాకర్

షాబాద్: రైతులు సేంద్రియ ఎరువులు వాడడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ జై కిసాన్ ఆధ్వర్యంలో సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగం, తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైరుకు పోషకాలు అందించడంలో సమతుల్యత పాటించకపోవడం వలన ఉత్పాదకత తగ్గుతోందని తెలిపారు. రైతులకు అవగాహన లేక సస్యరక్షణ మందులను విచక్షణారహితంగా వాడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం, పర్యావరణ రక్షణపై పెరుగుతున్న శ్రద్ధ కారణంగా సేంద్రియ ఎరువుల వాడకంపై ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు లింగం, మాజీ ఎంపీపీ వెంకటయ్య, కృష్ణ, శేఖర్, రమేశ్, మల్లేశ్, నర్సింహా తదితరులున్నారు.

తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి జయశంకర్

కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శన్

మొయినాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ దిక్సూచిగా నిలిచారని కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతి సందర్భంగా మొయినాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించినవారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజుగౌడ్, బిక్షపతి, విజయ్‌రాజ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో..

మొయినాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఆంజనేయులు, మహిపాల్, అవినాశ్, కృష్ణ, నర్సింహ్మా, శ్రీనివాస్, చంద్రయ్య, రమేశ్, కేబుల్‌రాజు, పాండు, శ్రీనివాస్‌చారి, రాజు, జగన్, వెంకటేశ్, మధు, ప్రభాకర్‌రెడ్డి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

సురంగల్‌లో..

జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని సురంగల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, ఆంజనేయులు, అంజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, షఫీ, ఎట్టయ్యగౌడ్, మహబూబ్, శేఖర్‌యాదవ్, పాండుయాదవ్, సాయి తదితరులు ఉన్నారు.


మొయినాబాద్‌లో ప్రొ. జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేశంపేటలో..

కేశంపేట: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండలంలోని వేములనర్వ గ్రామంలో గ్రామ యువజన సంఘాల సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌గౌడ్, ఆనంద్, సురేశ్, శ్రీను, మల్లేశ్ మాధవులు, శ్రీనివాసులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్ మాట్లాడుతూ జయశంకర్ కలను ముఖ్యమంత్రి కేసీఆర్ నిజం చేస్తున్నారని అన్నారు. ఆయన ఆశయాలను అమలు చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, జగదీశ్వర్, శ్రీను, రాజారామేశ్వర్ రెడ్డి, మానయ్య పాల్గొన్నారు.


కొందుర్గు: జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఐక్యతతో ముందుకు సాగాలి

గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్


ర్యాలీ నిర్వహిస్తున్న గౌడసంఘం నాయకులు

కడ్తాల్: గౌడ కులస్తులందరూ ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులను సాధించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి.. కందుకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ, గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఐక్యతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, తిరుపతి, రాములుగౌడ్, సుమన్‌గౌడ్, యాదయ్యగౌడ్, లింగం గౌడ్, శేఖర్‌గౌడ్, జంగయ్యగౌడ్, యాదయ్యగౌడ్, వినోద్‌గౌడ్, నరేశ్, సుధాకర్‌గౌడ్, నారాయణగౌడ్, శ్రీరాములుగౌడ్, రమేశ్‌గౌడ్, అనిల్, జగదీశ్ తదితరులు ఉన్నారు.